## కథానిక:




రామదాసు ఎప్పుడో దేశభక్తుడు కావల్సింది! ఆ 'ఎప్పుడో' అయ్యాడనే నేనూ అనుకోవటం. కాని కాలేదని కొందరంటున్నారు. గనుకనే 'ఎప్పుడో' కావల్సిందన్నాను. ఈ అంటానికి ఆయన సలహాగూడ వుందిలెండి! ఆయనా అంగీకరించాడు. కాలంతో పాటు అర్థాలుగూడ మారిపోతాయిగావాలు తగలడి నాకేం తెలుసు మరి! మారకపోతే అంత తెలివి తక్కువగా ఆయనమాత్రం ఎందు కంగీకరిస్తాడుగనుకా? నలుగురి కెదురునిలవటం కార్యసాధన కాదనుకున్నప్పుడు నలుగుర్లో కలిసి ముందు నిలబడగలిగిన ప్రతిభ ఆయన్లో వుంది. వేడిపాలల్లో మజ్జిగచుక్క కల్సిపోతాడు! వాళ్లని మొదలంట విరిచేసి తను అనుకుందేదో సాధించి తీర్తాడు. కాలంతో పాటు సాగేవాడు రామదాసు! ఈ సాగటం ఒకప్పుడు కుంటుపడిందని కొందరంటారు. ఆయన సలహా మీదే ఎందుకైనా మంచిదని, నేనూ అన్నాను కుంటుపడిందని. దీర్ఘదర్శి! పైగా కాలంతో పాటు సాగిపోవటం నేర్చినవాడు రామదాసు!! ఆయన సలహా పాటించకుండావుండటం ఎవరికి మాత్రం ఏమంత మంచిది? ఎవరికీ మంచిది కాదనుకున్నప్పుడు నాకుమాత్రం ఎలా అవుతుంది మంచిదీ? అందులో ఆయన చేతి క్రిందివాణ్ని! మో చేతిక్రిందివాణ్నే అన్నా పర్వాలేదు వున్న విషయం గనుక!

నిజం చెప్పాల్సివస్తే కాలంతో పాటు సాగటం, మారటం వేరు వేరు! ఆయనెప్పుడైనా కాలంతో పాటు సాగాడేగాని మారలేదు. ఈ మారటం అంటే మాటలా? అడ్డంకు లనేకం! లాటిదెబ్బలు, నిరసన వ్రతాలు, సత్యాగ్రహాలు, జైళ్లు, వురికంబాలు! సిమెంటుగోడ్డప్రక్కన అలా కనిపిస్తూవుంటే కావాలని ఎవరు పడతాడు గనుక ముళ్లబాట, రామదాసు పడటానికి? పోనియ్యి అలా పడదామన్నా, అదంతా దేశభక్తే నని ఆరోజు సర్ ఆర్థర్ హోప్ గారనలేదు. అధికారంలో లేనప్పుడు అరవై అరంటారు ఎవరైనా! అవన్నీ చెవికెక్కించుకుంటే ఎలా? అందుకే కాలంతో పాటు సాగాడు రామదాసు! ఆరోజు వార్ కంట్రాక్టులన్నీ రామదాసు పేరే మంజూరు చేయగలిగిందంటే ప్రభుత్వం, అది యీ సాగటం విశేషమే!

రచన:

**శ్రీ పినపాల వెంకటేశ్వరరావు**

పోనీ కాలంతోపాటు మారదామని యీరోజు రామదాసు తీర్మానించుకుందామనుకున్నా, ఇవ్వాళ ఆ అర్థం మారిపోయిందని చెప్పనే చెప్తావుండిరి. ఎవరో చెప్తే రామదాసు వినేవాడా? ఆ రోజు సాక్షాత్తు 'అరవై ఆరు' అన్నవాళ్లే చెప్తావుండిరి! పెడచెవిని పెడదామన్నా - ఏమన్నా అధికారంలో లేనివాళ్ళా? విన కేంజేస్తాడు పాపం రామదాసు! వీటి దుంపతెంచుకొని కాలంతో పాటు అర్థాలే మారిపోతూ వుంటే! ఇక రామదాసు కాలంతోపాటు సాగక ఏం జేస్తాడు చెప్పండి పాపం; చస్తాడా?

రోడ్లు లేని మారుమూల ప్రాంతాలకుగూడ రోడ్లు పడిపోతున్నాయి. బస్సులు తిరుగుతున్నాయి. ప్రయాణసౌకర్యాలు అవిచ్ఛిన్నంగా సాగిపోతున్నాయి. ఇవన్నీ యిలా సాగిపోవటానికి కారణం రామదాసు కాలంతోపాటు సాగిపోవటమే! మారుమూలపల్లెల్లోగూడ పోలీస్టేషన్లు వెలిశాయంటే, పల్లెలుగూడ ఎర్రబుట్టల్తో పట్టణాల్లాగ కళకళ్లాడుతున్నాయంటే అదంతా వారి సేవే! ఒక మంత్రిగా యిప్పుడు వారి సేవకి మనం నోచుకోలేకపోయినప్పటికి వారి సేవాఫలం మనం అందరం చవిమూస్తూనేవున్నాం. వారిసేవకి రాబోయే ఎన్నికల్లో అయినా వార్ని వుచితరీతిని సత్కరించాల్సిన బాధ్యత మనయందున్నదన్న విషయం ఎవరూ విస్మరించరన్న నమ్మకం నాకుందని వేరే చెప్పాల్సిన అవసరం అట్టే కన్పించదు! నీడల్లే ఆయన్నంటిపెట్టుకునుండే నాకు, ఆయనచుట్టూ ఎరిగిపోయే ప్రజలమన్ననల్ని ఆయన ఎంతగా పొందుతున్నాడో ఒకళ్లు చెప్పాలా? ఓరోజు ఆయనిచ్చిన డిన్నర్లో ఆయన త్యాగాన్ని కోటయ్య ఎన్నివిధాల పొగిడాడు: 'ఆ జైలు మొక్కుగూడ తీరినట్లయితే రామదాసుగారు ఓ మంత్రి అయేవారంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం ఆట్టే లేదు!' అనిగూడ కీర్తించాడు. కోటయ్య ఎవరికి వాళ్లే యిది ప్రజాభిప్రాయం అని ప్రకటించుకునే యీ రోజుల్లో వెనకబడ్డ జాతులు బ్రహ్మరధంపడుతున్నారని చెప్పుకుంటున్న కోటయ్య అభిప్రాయం ప్రజాభిప్రాయం కాకుండా ఎలాపోతుంది? కోటయ్యరుణంమాత్రం వుంచుకున్నాడా రామదాసు? రూట్ యిప్పించటంకోసం ఆయన శాయశక్తులా పడ్డాడు. వెనకబడ్డ జాతులకి నాయకుడనిగూడ బొంకాడు. "కోటయ్యని కట్టుకోకపోతే ఎలా, రాబోయేది ఎన్నికలు-ఏడ్చి వయోజనవోటింగై ఆలోచించండి-" అని గూడా పాపం రామదాసు మంత్రిగారికి హెచ్చరిక చేసివచ్చాడు మద్రాసుదాక పోయి! తిరుగు టపాలోనే కలెక్టర్ గారికి హుకుం! ఏదైనా పనిగావాలంటే రామదాసుగారే తలపెట్టాలని మరి వూరికే అంటారా నలుగురు? అది ప్రజాభిప్రాయం. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకం ఏముంది గనుక?

ఓరోజు ఏదో మాటలసందర్భంగా వచ్చి "ఏవో నాలుగు బస్సురూట్లు, నాలుగు కంట్రాక్టులు నాపేర మంజూరుచేసిందే అనుకో ప్రభుత్వం; అంతమాత్రాన మన కొరిగిందేముంది చెప్పండి మీకు తెలియకుండ"" అన్నాడు రామదాసు పీలుస్తున్న హుక్కా ఆపి, నా కళ్లల్లోకి జూస్తూ, పడకకుర్చీలో పడుకొని లేస్తూ.

"వొరగటాని కేముందిలెండి నాకు తెలియకుండ" అని, చేతిలో పత్రిక తిరగేస్తూ "వచ్చే మంత్రులకి, పొయ్యే మంత్రులకి డిన్నర్లతో సరిపెట్టుకుపోతూవుంటే - ఆ వెనక కూడబెట్టుకున్న దేదో వూడకుండా వుంటే వొరిగినంత ఫలం" అన్నా.

"అంతే, అంతే-మాబాగా అన్నావ్." అన్నాడు రామదాసు లేని నవ్వు తెచ్చుకొని.

బాగా అనకుండా వుంటం మన వునిక్కే ప్రమాదం!

"ఏమండోయ్!వీడి తలపొగురు చూడండి ఏమి రాస్తున్నాడో మిమ్మల్ని గురించి—" అన్నా.

'రామదాసుగారి జన్మపురాణం' అన్న శీర్షిక ఏదో భద్రాచల రామదాసు దేమో నని యూదాలాపంగా పత్రికలో చదువుతూ.

"ఏదేది ఏమి రాశాడో చదవండి—" అన్నాడు రామదాసు మొఖంలో కండల్ని అలలు తేలుస్తూ.

చదవసాగాడు: రామదాసుగారిలాంటి స్వార్థరహితు లుండబట్టే దేశం రోజాఅల్లే శాయములేని యిరుసుమీద తిరుగుతూ వుంటం! సేరు రూపాయి ధర-రైతుకే గిట్టుబాటయేట్టు చూట్టం!

"ఆపండి, ఆపండి-" అన్నాడు.

ఆపాను.

"అక్కడ స్వార్థరహితు లంటాడు-" అన్నాడు రామదాసు.

"అదా—అది వ్యంగ్యంలెండి. అంటే మాటలు తియ్యగా వుంటయి. అర్థం విపరీతం—"

"అదా! ఏడ్చాడు. వెధవ తెలివితేటలు వాడూను" అన్నాడు పత్రిక నాచేతుల్లోంచి తీసుకుంటూ.

మొహం మరమేకల్లే పెట్టి "ఏవో నాలుగు కారుకూతలు పత్రికల్లో రాయంగానే సరిపోతుందీ? ఈ రూట్లకని, కంట్రాక్టులకని, డిన్నర్లకని ఎంత డబ్బు, ఎంత డబ్బు తగలేసింది? ఈనాడు వదిలేస్తాను. ఆ మగాడెవడో వచ్చి నిర్వహించమను చూస్తాను. అది చేత గాదు-" అన్నాడు రామదాసు పత్రిక విసిరికొట్టి.

వారి ఆగ్రహం ఎలాంటిదో నాకు తెలుసు. అలాంటప్పుడు సరైన సలహా చెప్తేనే మనచేతులు తడయ్యేది.

"ఎవడో 'స్తాడండి? మాటలకి,వాటికి పేదరిక మేముందీ?మాన్నష్టందావా పడేస్తే సరి, చమ్మారుకుంటారు వాళ్ల బ్రతుక్కి. వాళ్లదేముంది వదిలెయ్యండి. యీ ఎక్కిన మంత్రుల్లో ఒక్కడికుండా అంట - ఇంత పెట్టుబడి పెట్టగలిగిన సత్తా-పేరు కెంగను వున్నయి పదవులు ఆహారశాఖామంత్రని, కరువుశాఖామంత్రని!" అన్నా ధీమాగా.

"అనగూడదు గాని, యిందులో ఎంతమందికి ఎన్ని వాటాలు? పాపాలకల్లా భైరవుడిలా నే నొకడ్ని వున్నానని అడ్డమైన వెధవల్లా అన్నీ నా నెత్తినే రుద్దేస్తారు" అన్నాడు రామదాసు పడకకుర్చీలో జేరగిలబడి.

"ఆ ధాన్యంసంగతి అలాగే రాశారా, రైతుల కిద్దామని తెచ్చిన బండిపట్టాలసంగతీ అంతే అయిందా" అన్నాడు తిరిగి.

మాట్లాడుతున్నా మనస్సులో అనేకమైన వూహాలు అలలల్లే బయలుదేరాయి. ఇరవై సంవత్సరాలనుంచి ఆయన కొలువు చేస్తున్న నాకే వాటా లేదు! ఇంకొకళ్లకుందంటే ఆయన తత్వం తెలిసినవాడెవడూ నమ్మడన్న విషయం తిరిగి చెప్పాల్సిన అవసరంగూడా లేదు. అసలు ఆయన చెప్పటంగూడ నమ్మటంకోసమే చెప్పడు. మంత్రులకి డిన్నర్లు చేస్తే గుల్లయిపోతానన్న నమ్మకం ఆయన కేమాత్రం లేదు. నా కుందని కాదు. నే నన్నానంటే అంటంకోసమే అన్నా. ఐతే యింత గట్టిగా ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే గుల్లయిపోయే విషయాలజోలికి ఆయ నెప్పుడూ జారడుగనుక. ఆ విషయం నాకు బాగా తెలుసుగనుక అన్నా. ఆకాలంలో తెల్ల గవర్నర్లకి డిన్నర్లు చేస్తే పాతిక లక్షల దాకా మూలిగాయని వినికిడి! లక్షలు మూలగటానికి యీ డిన్నర్లకి ఏదో సంబంధం—రంకులాంటిదే ఏదో వుందని రామదాసు ఆకాలంలోనే గ్రహించాడు! ఈ మధ్య అడ్డమైన మంత్రులకల్లా ఆహ్వానాలే!! వ్యక్తులిచ్చే అహా, నాలందుకోవద్దని యీ మంత్రు

లకి ఎవరో విజ్ఞప్తి చేసినట్లుగాగూడ పత్రికల్లో ఎక్కడో చదివినట్లుగా గుర్తు. అయినా మన మంత్రులు వీటన్నిట్నీ లక్ష్యపెట్టేంత అల్పులా? రామదాసు అతిథ్యాన్ని వొచ్చినప్పుడల్లా అందుకుంటూనే వున్నారు!

"కుక్కలు అనేకం మొరుగుతాయి ఏమి కేం?" అన్నా వారి రేవిని కళ్లకి గట్టినట్లు చూపుతూ.

"అంతే, అంతే" అన్నాడు రామదాసు.

"ఇదంతా ఎందుకు? అసలు ఆరోజు ఆ ప్రతిబంధకాలే లేకపోనూ-మీరూ కాలంతో పాటు మారిపోయేవుండేవారు. ఈ రోజు ఓ మంత్రయినా అయివుండేవారు. మీరు కాలేదంటే అదంతా మా దురదృష్టం!" అన్నా.

"అంతే, అంతే" అన్నాడు. ఏదో యాదాలాపంగా వుండి. "ఆఁ ఆఁ ఏమన్నారు, మంత్రి నయేవాడ్నే నంటారా?" అన్నాడు తిరిగి తెప్పరిల్లుకొని.

"అయ్యేవాడ్నా అని చిన్నగా అంటారే-అయ్యేవారా అయితీరేవారా?" అన్నా చేతిలోని వొంకికర్ర నేలమీద గట్టిగా కొట్టి.

"ఆ మంత్రిగా గున్నారే-మొన్నొచ్చి నాయన-పాపం అప్పుడు 'ఏ' క్లాసు యిప్పిస్తానని ఎంతగా పోరుకులాడాడనీ. పోయినట్లయితే ఆ మొక్కు కూడా తీరిపోయేది. వీటి దుంప తెంచుకుని ఎక్కడలేని వార్ కంట్రాక్టులన్నీ నా నెత్తినే రుద్ది కూర్చుండిరి. నాటినుండి బయటపడటం ఎంత కష్టమైందో మీకుమాత్రం తెలియందా ఏమండి?"

"అయ్యో! ఎంతమాట, ఎంతమాట! నాకు తెలియకపోవట మేముందిలెండి ఇందులో! ఈసారి కేదో పోయిందిగాని, ఎన్నికలు దగ్గరబడుతుండె. యీసారి కాకెక్కడికి పోతారూ!"

"అవుతా నంటారు."

"అవుతారా, అయి తీరతారా! ఈ సారయినా మిమ్మల్ని మంత్రిని చేసుకోకపోతే వాళ్ల గతులు కుక్కలుగూడ పడవంటే నమ్మండి. ఐదు వేల బస్తాలు-యిచ్చే లేవన్ చాల్లేదని ఎగబడితే-యీ నెత్తిమాటలకే కొల్చామే - కొలిస్తే వచ్చినయే అనకోండి ఏదో మాటవరసకి ఓ పాతిక వేలు! 'నెత్తవ డబ్బులు పోతే నేమయ్యా - ఎనిమిది గిద్దల కాడి కయితేమటు కేమయ్యా - ప్రాణాలు నిల్పాడని'- ఎంతమంది మీ పేరు చెప్పుకోవటం! ఈసారయినా మిమ్మల్ని మంత్రిని చేసుకోకపోతే-ఇదిగో యిప్పుడు చేసుకున్న వాళ్లతో సుఖపడుతున్నారుగా - అంతే!"

"కాని ఒక్కొక్కళ్లు అనేమాటలు వింటుంటే వొళ్లు మండిపోతుందంటే నమ్మండి. యాటంబాంబుకి అమెరికా అర్డరివ్వాలనిగూడ అనిపిస్తుంది!"

"అంతపని జేసేరు కొంప ముంచి. కొత్త నీళ్లతో పాటే పాతనీళ్లు, వాళ్లతో పాటే మనమూ, మన పెట్టుబడి, మన మంత్రిపదవులూను. సరిపడని వాళ్లనేకం అంటారు. అవన్నీ వినిపించుకుంటే ఎలా. వాళ్ల పనేదో అమెరికాయే పడుతుంది. చూస్తూ వుండండి! వాళ్ళందర్నీ ఒకచోట జేర్చి ఎలాగు యాటంబాంబు ప్రయోగించితీరుతుంది! ఒకచోట జేరట్టానికే యింతవరకూ వేచివుంది అమెరికా! చైనాని ఎప్పుడో జేర్చిందా? మిగతా దేశాల్ని త్వరలోనే జేర్చేస్తుంది. రష్యాని బలపర్చేవాళ్లు ప్రతిదేశంలోనూ వుంటమే పెద్ద చిక్కయిపోయింది. ఇంతాలశ్యానికి కారణంకూడ అదే. ఏ దేశంలో అయినా వాళ్లని ఎక్కడికక్కడ విడదీసి యాటం బాంబు ప్రయోగిద్దామంటే వీలుపడకనే-ప్రతిదేశం పూర్తిగా రష్యాతరపున చేరిపోయేదాక వేచివుంటే-అప్పుడు ఒక దేశమునేముంది చూడండి - అందర్నీ ఒకచోట జేర్చినట్టేగా-ఎక్కడికక్కడ విడదీసే పని గూడ లేకుండ ప్రయోగించవచ్చునే అమెరికా యింతవరకూ వేచివుంది! అన్ని కోట్ల డాలర్లు ఖర్చు పెట్టిన యాటంబాంబుకి ఆమాత్రం మర్యాద జరక్కపోతే అమెరికా ప్రతిష్టకే భంగం కదండి!"

"హాఁహాఁ ఏమండి వాడి కుటారనీతి!"

"మన నీతి తక్కువ దంటారు? ఈ ఎన్నికలే దగ్గరపడనియ్యండి. అమెరికావాడి ఎత్తులు మనముందు ఓ ఎత్తులా అని మీనోటి మీదగనే అనకపోతారేం చూస్తాను!"

"ఎన్నికలంటే జ్ఞాపకం వచ్చింది— మనం కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడటానికి పార్లమెంటరీబోర్డు వొప్పుకుంటుం దంటారా మరి? అమెరికాని తలదన్నే మీ నీతి ఏమిటో యిప్పుడే చూస్తాను!"

"అలా అన్నారు బాగుంది. వొప్పుకోకపోతుందీ, దాని గురదృష్టమనుకోనేది. పోతే కాంగ్రెస్ పేరే పారేసేది! ఏ కాంగ్రెస్ అన్నా మనం అనుకున్న ప్రకారం చెల్లించినపుడు మనం గెలవటం ఖాయంగదా!"

"అసలు పార్లమెంటరీబోర్డు ఎవరి పలుకుబడిలో వుంటుందా అని"

"ఎవరి పలుకుబడిలో వుంటే వాళ్లనే బలపరుద్దాం. మన ఎత్తు పారిందా మిమ్మల్నే నియమిస్తుంది. నియమించరూ, మనం అనకోనే అనుకున్నాం. గెలవటమే ఖాయమైనపుడు, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో జేరటమే ఖాయం. జేరటమే ఖాయమైనపుడు మంత్రిగా రావటమే ఖాయం. మనం ఎన్ని కాంగ్రెసుల్లో దూరినా స్వప్రయోజనం లేకుండా దూరంగదా. పోటీ కాంగ్రెస్ పెట్టినా అందుకే. లెజిస్లేచర్ పార్టీలో తిరిగి జేరినా అందుకే! కొంపముంచి దగ్గర్లో ఎవరూ లేరుగదా?" అన్నా అటుయిటు జూస్తూ.

తెల్లవాళ్లు తట్టబుట్ట కట్టేస్తారనే నమ్మకం నిశ్చయమైంతరువాత ఎన్నికల కార్యక్రమానికి రంగాగారు ఓ రోజు ఆ గ్రామం రావటం తటస్థించింది! వారికి విందు చేశాడు రామదాసు. బహిరంగసభలో వారి త్యాగాన్ని వేనోళ్ల పొగడాడు. ఈనాటి నుండి సర్వసంగపరిత్యాగం చేసి నేను నా పరివారంతో పాటు కాంగ్రెసులో చేరిపోతున్నానని ఆవేశంగా ఆనందబాష్పాలు గురిపించాడు. ఆరోజున రంగాగారు పడ్డ సంతోషానికి అంతంటూ లేదు. ఆత్మపరివర్తన అని ఆయన్ని స్తుతించాడు. కాంగ్రెస్ లోకి స్వీకరించా నన్నాడు. తన జన్మ పావనమైం దన్నాడు ఆరోజు రామదాసు.

కాలంతోపాటు సాగలిగినవాడు గదా రామదాసు ఎంత చెడ్డా? ఈసారి ఆ లెజిస్లేచర్ పార్టీలోనే ఆరోజు వస్తే అలాటిదే ఓ చిన్న వుపన్యాసం యివ్వలేకపోడు! ఆత్మపరివర్తన అని తిరిగి ఎవరో అనకా మానరు. దాన్ని బలపరచకా మానరు! ఇక ఆయన దేశభక్తుడు కాడని ఎవరుమాత్రం ఎలా నిర్ణయిస్తారు? అసలు యిదంతా ఎందుకు-ఆరోజు ఆ వార్ కంట్రాక్టులే లేకపోతే-గుర్తిన్లు జైలుకెళ్లిన ముద్దర వుండనే వుండేది - ఈరోజెంది - ఆ రోజే అయేవాడా? కావటం వూరికే దేశభక్తుడా, విప్లవకారుడే అయేవాడు. ఆ సంఘటనలు చెప్పాలంటే నాతల్లో పేలన్నీ చెప్పొచ్చు. వెంట్రుకలకంటె తల్లో పేలే ఎక్కువ ఉన్నాయనే నమ్మకం నాకు.

ఓరోజు కార్లో వెళ్తున్నాం రామదాసు, నేను. ఓ పెద్ద వూరేగింపు బజార్లు పొర్లి


## కుష్టు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి అండ్ కో., "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.,

ప్రవహిస్తూవుంది. ఎక్కడ జూచినా మూడు రంగుల జండాలే. ఆ నినాదాలకి భూనభోంతరాలు దద్దరిల్లి పోతున్నాయి. రోమాలు నిక్కపొడ్చాయి నాకుమట్టుకు నాకు. మా కారు ముందుకు పోయే మార్గం కన్పించలేదు. ఓ మూల ఆగిపోయింది కారు. మా కళ్ళెదుటే లాఠీచార్జీలు, ఫైరింగులు జరిగిపోయాయి. ఎక్కడి జనం అక్కడే అదృశ్యమైపోయింది.

ఎవరో మఫ్టీలో వున్న పోలీసుఇన్స్పెక్టర్ రామదాసుగార్ని జూచి శెల్యూట్ జేసి కారుదగ్గర కొచ్చి ఆగాడు. బహుశ కారుపోయే మార్గం చూపెట్టటానికే నేమో!

“ఆఁ యిలా బజార్న బడి అరుచుకుంటే ఏమొస్తుంది” అన్నాడు కార్లో వుండే రామదాసు మఫ్టీతో.

“అంతే, అంతే. ఉత్త పిచ్చిగాకపోతే ఏమున్నా వుపయోగం వుందీ దీనివల్ల” అని, తిరిగి మోతాదుతోనే “అనవసరంగా ప్రాణాలు పోగొట్టుకోవటంమాత్రం కనిపిస్తుంది! తిరగబడితే తుపాకులు తీసుకొని తిరగబడాలి. ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవాలి. అంతేగాని యీ రకంగా బజార్నబడి గావుకేక లేసుకుంటే ఏమొస్తుంది?” అన్నాడు మఫ్టీ రామదాసు మొహంలోకి జూస్తూ.

“అంతే, అంతే. యీరకంగా ఏమొస్తుంది? నీ వన్నట్లు తుపాకులు తీసుకొని తిరగబడితేనే ఏమన్నా ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకుంటే—ఈ రకంగా వచ్చేది నా ఒగాడిదే” అన్నాడు రామదాసు.

మఫ్టీతో ఆయనలా మాట్లాడటం నిజంగా నాకు భయంవేసింది. కారు సాగింది. “మీరలా మాట్లాడారని రిపోర్టు చేస్తాడేమో లేనిపోయింది? అన్నా సందేహిస్తూ.

“నమ్మేదెవరు?” అన్నాడు రామదాసు.

నిజంగా రామదాసు అన్నాడంటే నమ్మటం కష్టమే!

“మరి మీరలా ఎందుకన్నట్లు నిజంగా?” అన్నా తిరిగి.

“ఎందుకేముంది? తిరగబడితే సరిగా తుపాకులు తీసుకు తిరగబడాలి. లాఠీ ఆడితే పారిపోయే ఆ పిరుల్ని చూశారుగా? ఈ గాంధీవాదంతో నటయ్యావచ్చేది స్వతంత్రం? మంత్రాలకే చింతకాయలు రాలితే యిక అయినట్లే!” అన్నాడు అసంతృప్తిగా.

ఆ ఒక్క సంఘటనే చాలు ఆయన్ని విప్లవకారు డంటానికి! ఒక్క జైలు కెళ్లని లోటు దప్పితే ఏ లోటూ ఆయన్లో లేదు. మిగతా ఏ కాంగ్రెసువాడికి ఆయన వేషభాషల్లో తీసిపోడు. ఖర్చుపెట్టవలసివస్తే రెండుచేతులా ఖర్చుపెట్టగలడు. ఇదే అందరికంటె ఆయన్లో ఎక్కువగా వున్న సుగుణం! ఈ మధ్య తుఫాను వచ్చి అవస్థలు పడ్డవాళ్లందరికి దగ్గరుండి చందాలిచ్చి వచ్చాడు రామదాసు రాబోయేవి ఎన్నికలు గదా అని! కంట్రాక్టు చేసి వేయించిన రోడ్లా అనేకం యీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే. మారుమూలపల్లెలకిగూడ బస్సులు తిరుగుతున్నాయంటే అది వారి పుణ్యమే. పల్లెటూళ్లలోగూడ పోలీసుస్టేషన్లు వెలిశాయంటే అది వారి ప్రకటన్ల ప్రభావమే. హరిజనులు సాగుజేసుకుంటున్న బంజర్లు ఏమైనా రాజకీయబాధితుల చేతుల్లోకి పోయాయంటే అది వారి పలుకుబడే!

ఇంత త్యాగానికి వారు కోరుకుంది ఓ మంత్రిపదవి! బహుముఖాలయిన వారి సేవను చవిచూసిం తరువాతైనా—యిప్పుడు కాదనుకో — వచ్చే ఎన్నికల్లోఅయినా వారికి తగిన మర్యాద జరక్కపోతే వాటి పాట్లు అనుభవించేదీ మనమే అన్న విషయం మర్చిపోరనుకుంటాను! మంత్రిపదవిమీద యీ ఆకాంక్షయినా దేశానికి సేవచెయ్యాలనే గదా!

ఓ రోజు మాటలసందర్భంగా కమ్యూనిష్టుల ప్రస్తావన వస్తే “ప్రభుత్వంమీద సాయుధతిరుగుబాటు చేస్తే మాడ్చేయక ఏం జేస్తుంది?” అన్నాడు వుగ్రుడై. “వాళ్ల కేదయినా కార్యక్రమం వుంటే గాంధీగారి మార్గాన్ని అనుసరించి సాధించుకోమను. ఎవరు కాదంటారు?” అన్నాడు తిరిగి రామదాసు.

“నిజం అంతే!” అన్నా ఆలోచించకుండ.

చింతకాయలు రాల్చటానికే గులకరాళ్లు కావాలే, మరి ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోను మంత్రాలు ఎలా పనిజేస్తాయా అనిపించింది లోపల! అనిపించినా ఆలోచించాల్సిన పని నాకు అసలు లేదు!!

కొలువు చాలించి బయలుదేరా....

వాకిట్లో కుక్క మొరిగింది!

ఆగి, “జాగ్రత్తగా వుండండి చీకటి కాలం!” అన్నా.

గుడ్లగూబ కూసింది ఎక్కడో...


కుక్కలు మొరుగుతూనే వున్నాయి తెల్లవార్లు......


* * *


కాలంతోపాటు సాగలిగినవాడే మరి రామదాసు! కాని యీ సాగటం ఎల్లకాలం ఒకే స్వరూపంలో సాగదని పాపం రామదాసు అనుకున్నాడా? రామదాసు కాలంతోపాటే సాగాడు — కాని భేదమల్లా స్వరూపంలోనే!


---



SPLENDID SELECTION
MADE IN FAMOUS SWISS FACTORIES
EACH GTD. FIVE YEARS

NO. 81  Size 7¾"
5 JEWELS CHROME 30/- ROLLED GOLD 33/-
7 JEWELS CHROME 35/- SUPERIOR 38/-
15 JEWELS „ 44/- ROLLED GOLD 48/-

NO-82  Size 7¾"
5 JEWELS CHROME 28/- ROLLED GOLD 33/-
7 JEWELS CHRME 33/- SUPERIOR 35/-
15 JEWELS 42/- ROLLED GOLD 45/-

NO-83  Size 12"
FULLY JEWELLED 19/- SUPERIOR 21/-
WITH RADIUM 21/- CENTRE SECOND 23/-
SPECIAL HIGH CLASS MACHINE 27/-

NO 84  Size 8¾"
5 JEWELS CHROME 26/- ROLLED GOLD 32/-
7 JEWELS CHROME 32/- ROLLED GOLD 36/-
15 JEWELS 48/- ROLLED GOLD 58/-

NO-85  Size 6¾"
5 JEWELS CHROME 22/- SUPERIOR 25/-
5 „ ROLLED GOLD 30/- SUPIRIOR 33/-
15 „ CHROME - 45/- ROLLED GOLD 55/-
TIME PIECE - 20/- SUPERIOR 25/-
POCKET WATCH 12/- SUPERIOR 15/-
Postage extra. Free on order for two

H. DAVID & CO
POST BOX NO 11424 CALCUTTA